# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com



మంగళవారం 23 ఏప్రిల్ ,2024,పేజీలు 06

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్


## అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీన జరుగనున్న పోలింగ్ రోజున జిల్లాలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఓటరు సెల్ఫీ బోర్డులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, సహాయ కార్మికశాఖ కమీషనర్ వినీతలతో కలిసి ప్రారంభించారు. ఈ




సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధమని, ఎలాంటి తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన హక్కు కల్పించడం జరిగిందని తెలిపారు. దేశాభివృద్ధికి పాటు పడే సమర్ధవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఓటు హక్కు ద్వారా మాత్రమే ఉంటుందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 13న జరుగనున్న పోలింగ్ రోజున అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఇందు కొరకు పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఫ్యాన్లు, నిరంతర విద్యుత్ సరఫరా అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. 85 సంఎల వయస్సు పైబడిన వయోవృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ అవకాశం కల్పించడం జరిగిందని, అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది, భారత ఎన్నికల సంఘంచే పోలింగ్, ఓటింగ్ అథారిటీ లేఖలు పొందనున్న మీడియా ప్రతినిధులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో 18 సం.లు వయస్సు నిండి ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకున్న అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకులానే వివిధ ప్రసార, ప్రచార కార్యక్రమాలు, కళాజాత ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్లలో ఓటరు సెల్ఫీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు సెల్ఫీ దిగి వాట్సాప్, సోషల్ మీడియా వేదికగా అర్హత గల వారందరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్య, స్వీప్ సమన్వయకర్త రాంచందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కస్టమ్ మిల్లింగ్ రైస్ ( సిఎంఆర్) సరఫరాను నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**నిర్మల్ ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్**

కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) సరఫరాను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కస్టమ్ మిల్లింగ్ రైస్ ( సిఎంఆర్) సరఫరాను నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. నిరంతరం మిల్లింగ్ ప్రక్రియ జరగాలని సూచించారు. నిర్లక్ష్యం వహించిన మిలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని, మిల్లుల వారీగా మిల్లింగ్, ధాన్యం నిల్వల పై రిపోర్టులను అందజేయాలని ఆదేశించారు. అనంతరం మిలర్ల వారిగా లక్ష్యం, పూర్తిచేసిన సీఎంఆర్ సరఫరా, పెండింగ్ పై చర్చించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తేమ శాతం 17 లోపు ఉండాలన్నారు. కేంద్రాల వద్ద గన్ని బ్యాగ్స్, వేయింగ్ మిషన్లు, తేమ కొలిచే యంత్రాలు, టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని, మద్దతు ధరతో రైతుల



నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ లు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, డిఆర్ డిఓ విజయలక్ష్మి, డీఎస్ఓ నంధిత, డిఎం సివిల్ సప్లైయి శ్రీకళ, డిసిఓ నర్సయ్య, డిఏఓ అంజి ప్రసాద్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను సన్మానించిన ముధోల్ మండల విలేకరులు



**ముధోల్ , సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర మంత్రి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి దనసరి సీతక్క పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర మంత్రికి ముధోల్ మండల విలేకరుల సంఘం అధ్యక్షులు చాతరాజు దుర్గాప్రసాద్ తోపాటు విలేకరులందరూ రాష్ట్రమంత్రికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యల్ని అతి త్వరలో పరిష్కరిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా విలేకరులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తానని ఆమె సభాముఖంగా తెలిపారు.ఈ సందర్భంగా మండల విలేకరుల సంఘం అధ్యక్షులు రాష్ట్ర మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేకరులు ఆకుల మురళి గౌడ్, తిరుపతి గౌడ్,పవన్, నాగేష్ ,రాహుల్, సునీల్, విజయకుమార్,మల్లేష్,నగేష్ ,రమేష్ ,శరత్ ఆకుల తిరుపతి గౌడ్,తదితర విలేకరులు పాల్గొన్నారు.

## ఈ.వి.ఎం.ల భద్రత దిశగా స్ట్రాంగ్ రూమ్ల వద్ద గట్టి బందోబస్తు –జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఫిబ్రవరి22,సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలు–2024లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో మే 13న జరుగనున్న పోలింగ్ కార్యక్రమం కొరకు స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచిన ఈ.వి.ఎం.ల రక్షణ దిశగా బందోబస్తు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అదికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ భద్రతా ఏర్పాట్లను రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, డి.సి.పి. అశోక్కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ., ఆర్ఆర్) డి.చంద్రకళ, ఎ.సి.పి. ప్రకాష్తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ మే 13వ తేదీన జరుగనున్న పోలింగ్లో వినియోగించనున్న బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్ల భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉండాలని, సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి ఎల్లప్పుడూ పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్ల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**- ప్రజా సమస్యల పరిష్కారానికై పార్లమెంట్‌లో గళమెత్తుతా ... మా కుటుంబమంతా ప్రజా సేవలోనే ... పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ... వంశీని గెలిపించుకుందాం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ... హాజరైన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్**



**లక్షెట్టిపేట,ఏప్రిల్ 22 సూర్య మేజర్ న్యూస్ :**

తనను పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని, ప్రజా సమస్యలపై పార్లమెంట్ సమావేశాల్లో గళమెత్తుతానని, కాకా కుటుంబమంటేనే ప్రజాసేవకు మారుపేరని పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాల నియోజకవర్గంలోని లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మండలాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార సభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వంశీకృష్ణ మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో పెట్టినట్లుగా రైతులు,మహిళలు,నిరుద్యోగులు, పేదవారికి న్యాయం జరిగేలా చర్యలు చేపడతామన్నారు. నిరుద్యోగ నిర్మూలనకు వ్యవసాయ అధారిత పరిశ్రమలను తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వ వైపల్యం వల్ల నేడు రైతాంగం ఎంతో నష్టపోయిందన్నారు. గూడెం సత్యనారాయణ సాక్షిగా ఇచ్చిన హామీలు తప్పకుండా అమలు చేస్తామన్నారు. అనంతరం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ.. గడ్డం వంశీకృష్ణను ఎంపీగా గెలిపించు కుందామన్నారు. వంశీని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి, లక్షెట్టిపేట ఎంపీపీలు గడ్డం శ్రీనివాస్, అన్నం మంగ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం,కాంగ్రెస్ మండల అధ్యక్షులు పింగళి రమేష్, పట్టణ అధ్యక్షులు ఆరిఫ్, చింత అశోక్, బియ్యల తిరుపతి, అంకతి శ్రీనివాస్, నలిమేల రాజు, గుత్తికొండ శ్రీధర్, బాణాల రమేష్, సురేష్ నాయక్, పలువురు సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు దండేపల్లి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ చేశారు.

### కాంగ్రెస్ లో భారీ చేరికలు

పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్లో పెద్దపల్లి పార్లమెంట్ ప్రచార సభలో మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి



ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుండి దండేపల్లిలో 100 మంది లక్షెట్టిపేటలో సుమారు 200 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో బీఆర్ఎస్ పట్టణ ప్రచార కార్యదర్శి దొంత నర్సయ్య, సింగిల్ విండో చైర్మన్ గోళ్ల కాంతయ్య, పెండెం రాజు, శాంతికుమార్, మండే రామచందర్, గడికొప్పుల కిష్టయ్య, మండే రవి, ఆకుల శ్రీను, బాపు, గోళ్ల సురేష్, రాజశేఖర్, ప్రభాకర్, రాజేందర్ తదితరులున్నారు.వీరు కాంగ్రెస్ పార్టీ చేస్తూ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. వీరికి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## నీటి సమస్య పరిష్కరించిన కౌన్సిలర్ బండి ప్రభాకర్

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 22 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి మున్సిపాలిటీ 13వ వార్డు గాంధీనగర్ ఏరియాలోని బుగ్గ ఆలయం కమాన్ మెయిన్ రోడ్ వద్ద ఉన్న ప్రజలు మిషన్ భగీరథ పైపుల సమస్యతో నీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న కౌన్సిలర్ బండి ప్రభాకర్ వెంటనే స్పందించి మిషన్ భగీరథ పైప్ లైన్ కు మరమ్మతులు చేయించి



నీటి సమస్య పరిష్కరించారు ఆయన మాట్లాడుతూ తమపై లేనిపోని అబద్ధాలు చెప్పు ప్రజలకు అయోమయం చేస్తున్నారు అని, నేను చేస్తున్న ప్రతి పని, ప్రజలు గమనిస్తున్నారని, తమ వార్డు ప్రజలకు జవాబు దారితనంగా ఉంటానని ప్రజా సమస్యలకు ముందుండి పోరాడుతానని వారు అన్నారు, ఈ సందర్భంగా వార్డ్ ప్రజలు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సాయిబాబా దేవాలయ 24వ వార్షికోత్సవం



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ ప్రాంగణంలోని శ్రీశ్రీశ్రీ శిరిడి సాయిబాబా దేవాలయం 24వ సంవత్సర వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ప్రధాన అర్చకులు గట్టు సుభాష్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఆలయ ప్రాంగణంలో సాయినాథుడికి ప్రత్యేక అభిషేకము హెూమము తీర్థప్రసాదాలు సాయినాథుడికి హారతులు భక్త బృందం భజన కార్యక్రమం పల్లకి సేవ వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గట్టు సుభాష్ శర్మ మాట్లాడుతూ.. దేవాలయం 24 సంవత్సరాల వార్షిక మహెూత్సవ కార్యక్రమాన్ని శాస్త్ర యుక్తంగా షిరిడి సాయి నాథుడికి సమస్త భక్తుల సహకారంతో సాయిబాబా కు అనేక రకమైనటువంటి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికీ ఆ సాయినాథుడి మహిమతో దేవాలయం బ్రహ్మాండంగా ప్రతి సంవత్సరం అన్ని కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుందని, భక్తుల కోరికల్ని సాయినాథుడు భక్తిశ్రద్ధలతో బాబాను నమ్మి పూజించినచో సేవించినచో భక్తుల కోరికల్ని సాయినాథుడు నెరవేరుస్తున్నాడని ఆ నమ్మకంతో భక్తులు సాయి బాబా పట్ల భక్తి శ్రద్ధ వహించి దేవాలయ అభివృద్ధికి పాల్పడుతున్నారని అని తెలియజేశారు.

## బైకు అదుపు తప్పి డివైడర్ గుద్దుకున్న యువకుడు

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం జాజులపేటగ్రామానికి చెందిన గ్రామానికి చెందిన సోమవారం రౌతు అంకుల్ అనే యువకుడి బైక్ అదుబుతప్పి డివైడర్ గుద్దుకోవడంతోటి రెండు కాళ్లు విరిగి పోయాయి, కూతురు కాలు కూడా విరిగింది. సంఘటన స్థలంలో చెప్పిన వివరాల ప్రకారం అంకులు తన కూతుర్ని హాస్టల్ నుండి జాజులపేట గ్రామానికి తీసుకొని వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. అంకుల్ కాల్ నుజ్జు నుజ్జు కావడంతో కరీంనగర్ హాస్పిటల్ తరలించగా ,కూతుర్ని మంచిర్యాల హాస్పిటల్లో జాయిన్ చేశారు.



## నిషేధిత గంజాయి పట్టుకున్న సిర్పూర్(యు) పోలీస్

**- గంజాయికి అలవాటు పడి యువత తన బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు: జైనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అంజయ్య**

**జైనూర్ ఏప్రిల్ 22 సూర్య మేజర్ న్యూస్**

సిర్పూర్(యు) మండలంలో నలుగురు వ్యక్తుల దగ్గర నుండి




700 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్టు జైనూర్ సిఐ అంజయ్య తలిపినారు.వివరల్లోకి వెళ్లితే తేదీ 21న సిర్పూర్(యు) పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ గా ఉన్న జైనూర్ ఎస్ఐ సందీప్ కుమార్ ఒక ముగ్గరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై గంజాయి ని తీసుకుని పాములవాడ నుండి సిర్పూర్(యు) వైపు వస్తున్నారు అనే నమ్మకమైన సమాచారం మేరకు, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది మరియు ఇద్దరూ పంచులతో సహా సిర్పూర్ ఊరి బయట గల పీహెసి హాస్పిటల్ వద్ద వాహనాలు తనికి చేస్తుండగా ,ముగ్గరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఒక ఎరుపు రంగు ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ పై వచ్చినారు , పోలీస్ సిబ్బంది ఆ ముగ్గరు వ్యక్తులను ఆపి విచరించగా ఆత్రం బాలర్షావ్, 23 సం, గురుసాంగ్ గణపతిరావు , 30 సం,తోడుసం భీమారావు, 19 సం, వీరందరూలి సిర్పూర్(యు) మండలం లోని చెప్రి గ్రామం కు చెందినవారు, వీరు ఒకరికి రూ 500/- జమచేసి మొత్తం రూ 1500/- తో 200 గ్రాముల ఎండు గంజాయి ని సిర్పూర్(యు) మండలం లోని ఇరుపగూడా గ్రామానికి చెందిన మడవి రాంశవ్ వద్ద కొనుక్కొని వచ్చి అధిక ధరకు అమ్మటానికి వెళుతున్నమని చెప్పినారు, ఆ సమయంలో పోలీస్ వారు వారి వద్ద మోటార్ సైకిల్‌లో ఉన్న 200 గ్రాముల ఎండు గంజాయి , ఒక సెల్ ఫోన్ మరియు ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు.తర్వాత పోలీస్ వారు ఇరుపగూడ గ్రామంకు వెళ్లి అక్కడ మడవి రాంశవ్, 37 సం, అను వ్యక్తిని పట్టుకొని విచారించగా అతను గత కొద్దిరోజుల నుండి తన ఇంటి ముందు గంజాయి మొక్కలు పెంచి వాటిని ఎండబెట్టి , అలా ఎండు గంజాయిని అధిక ధరలకు అమ్ముతుంటాడు అని చెప్పినాడు, పోలీస్ సిబ్బంది రాంశవ్ ఇంట్లో తనిఖీ చేయగా 500 గ్రాముల ఎండు గంజాయి దొరికినది, అదేవిధంగా వారి ఇంటి ఆవరణంలో రెండు గంజాయి మొక్కలు దొరికినాయి, తరువాత పోలీస్ వారు 500 గ్రాముల ఎండు గంజాయి , రెండు గంజాయి మొక్కలు మరియు ఒక సెల్ ఫోన్ మడివి రాంశవ్ దగ్గర నుండి స్వాధీనం చేసుకోవడమైనది. ఈ పై నలుగురు వ్యక్తుల మీద కేసు నమోదు చేసి చేయడం జరిగింది, నలుగురు వ్యక్తులను జడిష్షియల్ కస్టడి నిమిత్తం రిమాండ్ కు తరలించడం జరుగుతుంది అని అన్నారు.ఈ సందర్భంగా జైనూర్ సిఐ మాట్లాడుతూ ఎవరికైనా గంజాయి ఇన్ఫర్మేషన్ తెలిస్తే పోలీసు వారికి తెలపరచగలరు, మీ వివరాలు ఎవరికీ చెప్పము చాలా గోప్యంగా ఉంచుతామని , యువత గంజాయి మత్తుకు బానిసై వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసకోవద్దుదని, ఇలా గంజాయి పండించినా , వాటిని అమ్మినా,రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాము అని అన్నారు , ఈ ఆపరేషన్ లో పాల్గొన్న జైనూర్ సిఐ అంజయ్యను , సిర్పూర్ (యు)ఎస్సై మాధవ్ ను, జైనూర్ ఎస్ఐ సందీప్ కుమార్‌ను,పోలీస్ సిబ్బందిని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కె. సురేష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## బెల్లంపల్లిలో గడ్డం వంశీకృష్ణ ఇంటింట విస్తృత ఎన్నికల ప్రచారం

**- బెల్లంపల్లిలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కృషి చేస్తా**

**-ఎంపీగా గెలిస్తే అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తా**

**-పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ**

**-తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన బీఆర్ఎస్, బీజేపీ లను ఓడించండి -ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డం వివేక్ వెంకటస్వామి**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కృషి చేస్తానని తాను ఎంపీగా గెలిచిన వెంటనే బెల్లంపల్లి నియోజకవర్గ



అభివృద్ధికి అధిక నిధులు తెప్పించి అన్ని విధాల అభివృద్ధి చేస్తానని పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పెద్దపల్లి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి లతో కలిసి వంశీకృష్ణ బెల్లంపల్లి పట్టణంలోని 22వ వార్డు బూడిది గడ్డ బస్తిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మునిమందస్వరూప, కాంగ్రెస్ నాయకుడు మునిమంద రమేష్ ల ఆధ్వర్యంలో మంగళ హారతులతో, పూలు చల్లుకుంటూ కాంగ్రెస్ కార్యకర్తలు వంశీకృష్ణకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అప్పుల కుప్పగా మారిందని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు బీఆర్ఎస్, బీజే పి పార్టీలు తోడుదొంగలని వారిని నమ్మి పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేయ వద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డం వివేక్ వెంకటస్వామిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దోపిడి దొంగల రాజ్యం పోయిందని ప్రజారాజ్యం వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎన్నికల్లో అంకితభావంతో పనిచేసి గడ్డం వంశీకృష్ణ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి ప్రభుత్వం రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం మనగాడ కోల్పోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్త మారిసూరిబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య, కాంగ్రెస్ పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి బండి ప్రభాకర్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు సూరం సంగీత, కెమిశెట్టి సరిత, కాంగ్రెస్ నాయకులు దావ రమేష్ బాబు, మత్తమారి సత్తిబాబు, సూరం బానేష్, పత్తిపాక రాజ్ కుమార్ పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**నిర్మల్ ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్**

ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్మల్ లోని శివాజీ చౌక్ లో ఈ రోజు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రోడ్డు పైన మోటార్ సైకిల్ లు నడిపే వారు హెల్మెట్ పెట్టుకోవాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్టులు పెట్టుకోవాలని ఆర్టీసీ సిబ్బంది ఈ. పోశెట్టి,ఎల్. నర్సయ్యలు వివరించారు. అలాగే ఆర్టీసీ బస్సు యొక్క వివరాలను తెలిసుకోవడానికి గమ్యం ఆప్ మీ ఫోన్ లో ఇన్ స్థాల్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమములో శివాజీ చౌక్ లోని వాహనదారులు పాద చారులు పాల్గొన్నారు.




## గనులపై బిఆర్ఎస్ ప్రచారం

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఆర్కే 7,ఆర్కె 7 ఎన్ టి గనుల వద్ద కార్మికులతో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ద్వార సమావేశం నిర్వహించి,



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మికులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, టిబిజికెఎస్ నాయకులు మిరియాల రాజీ రెడ్డి, సురేందర్ రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముత్నూర్‌లో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



**గుడిహత్నూర్: ఏప్రిల్, 22 మేజర్ సూర్య న్యూస్**

మండలంలోని ముత్నూర్ లో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగం నిర్మాత డా బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా బంతేజి సరిపుత్ర చేతుల మీదుగా ఆవిష్కరణ చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ సభ్యులు సత్యవాన్ చిక్టే,రవి జాబాడే, వాగ్మరే శైలేందర్, లహూదాస్ ససానే, మాజీ సర్పంచ్ విజయ్,గ్రామస్తులు ముఖం విశ్వంభర్, సిద్ధార్థ,రఘునాథ్, విట్టల్ వాగ్మారే, విట్టల్ పైటనే సచిన్ జోంద్లే తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన సెక్యూరిటీ గార్డ్

**- వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఓ బాలిక పై పాటశాలలో పనిచేస్తున్న ఓ సెక్యూరిటీ గార్డు అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే ఉదయం 7 గంటల ప్రాంతంలో పాటశాల ప్రాంగణంలో ఉన్న విద్యార్థిని వద్దకు వచ్చిన ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డు నిహాల్ బాలిక చేయిపట్టుకుని అసభ్యకరంగా ప్రవర్తించగా ఆ బాలిక ఈఘటనను పాఠశాల ప్రిన్సిపల్ షబానా అన్సారికి తెలుపగా ప్రిన్సిపల్ ఈ విషయంపై 100 నెంబర్ కు డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే బ్లూ కోర్ట్ పోలీసులు అక్కడికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను బాధిత బాలిక నుంచి సేకరించారు. ప్రిన్సిపల్ ఘటనపై బాలిక తల్లిదండ్రులకు సమాచారం అందించడంతోఅక్కడికి చేరుకున్న తల్లిదండ్రులు తమ కూతురుకు న్యాయం చేయాలంటూ పాఠశాల ఆవరణలో కొద్దిసేపు ఆందోళనకు దిగారు. ఈ విషయంపై ప్రిన్సిపల్ వారి మధ్య రాజీకి చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ప్రిన్సిపల్ షబానా అన్సారి ని వివరణ కోరగా ఈ ఘటనపై జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్టు ఆమె తెలిపారు. ఇదిలా ఉండగా ఆ బాధిత బాలిక తల్లిదండ్రులు బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సెక్యూరిటీ గార్డ్ పై ఫిర్యాదు చేశారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**- యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్**



**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 22 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ల జేఏసీ సంఘాల అధ్యక్షుడు మంద రవికుమార్ ఆదేశాల మేరకు 8 మెన్ కమిటీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రైల్వే స్టేషన్లో ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేసి మహిళలకు ఆర్టిసి బస్సులలో ఫ్రీ అందించినప్పటి నుండి నిత్యం ఆటో లు నడుపుకుంటూ జీవనం సాధిస్తున్నారు బెల్లంపల్లి పట్నాలు చూసుకుంటే చాలామంది 30 నుంచి 40 ఏళ్ల పైబడి ఆటో నడుపుతున్న వారు బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ని నమ్ముకుని జీవిస్తున్నారు మహాలక్ష్మి పథకం అమలై ఆర్టీసీ బస్సులలో ఫ్రీగా సర్వీస్ నిచ్చినప్పటి నుండి బెల్లంపల్లి రైల్వే స్టేషన్ లో ట్రైన్ దిగి ఆటోలలో ప్యాసింజర్లు వెళ్తున్నారు ప్రధానమైన రహదారి కాగజ్ నగర్ ఆసిఫాబాద్ వెళ్ళు మెయిన్ రోడ్డు బెల్లంపల్లి రైల్వే స్టేషన్ బస్టాప్ వద్దకు వచ్చి ఫ్రీ ఆర్టిసి బస్సును మహిళలు ఉపయోగించుకుంటున్నారు ఉపాధి కూలిపోయి చాలామంది ఆటో డ్రైవర్లు ఇప్పటికే 40 పై ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రతిపక్షాలు ఆటో డ్రైవర్ల గురించి మర్చిపోయారు ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇప్పటివరకు అవిటి గురించి మాట్లాడటం లేదు 8000 రూపాయలు ఉన్న ఆటో ఇన్సూరెన్స్ వెయ్యి రూపాయలకే ప్రభుత్వం ద్వారా చేయాలి ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి ఇప్పటివరకు ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్లకు 25 లక్షాల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా అందించాలి చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించారు ఇవన్నీ డిమాండ్లతో 24వ తేదీన ఎమ్మార్వోలకు వినతి పత్రం అందజేసే కార్యక్రమం 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వినతిపత్రం నియోజకవర్గ ఎమ్మెల్యే కి వినతిపత్రాలు అందజేసే కార్యక్రమాలు శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమాలన్నీ మంచిర్యాల జిల్లా 8 మాన్ కమిటీ సభ్యులు ముబీన్ బండారి శ్రీనివాస్ యాదవ్ ఎండి చాంద్ పాషా మేడి రాజు షఫీ గోపాల్ రెడ్డి ఆవుల సుధాకర్ యాదవ్ పార్లమెంట్ ఇంచార్జ్ చల్ల విక్రమ్ మంచిర్యాల జిల్లా ఇన్చార్జులు కట్ట రామ్ కుమార్ పొట్ట మధుకర్ ఆధ్వర్యంలో జరుగుతాయి. ఈ కార్యక్రమాలన్నీ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## బీపీఎంలు చెక్కర్లు కోటిస్తున్నారు

**జైనూర్ ఏప్రిల్ 22 సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూరు సిర్పూర్ మండలంలోని బిపిఎం లు ఉపాధి హామీ కూలీలకు చక్కర్లు కొట్టిస్తున్నారు సోమవారం జైనూర్ కేంద్రం తపాల కార్యాలయంలో పలు గ్రామాల నుండి రాసి మెట్ట అడ్డేశ్వర చింతకర భూసిమెట్ట క్యాంప్ పంగడి పారా గ్రామాల నుండి కూలీలు వచ్చి మా ఖాతాలో ఉన్న డబ్బుని ఇవ్వడానికి చేత అయితలేదు అని ఆరోపించారు ఎండాలో చమట కార్పించి పని చేసి పైసల కోసం బిచ్చం అడిగినట్టు బిపిఎంల వెనుక తిరగాల్సి వస్తుంది గట్టిగా అడుగుతే ఈరోజు పైసలు లేవు రేపు రండి లేదంటే నేను ఫోన్ చేసిన రోజు రండి అని తిరిగి పంపిస్తున్నారు అయ్యా సంబంధిత అధికారులు మా సమస్య మీ దృష్టిలో పెట్టుకోండి అంటూ కూలీలు.



# ఎన్నికలు సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో జరుగనున్న లోకసభ ఎన్నికలను భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్, సి- విజిల్, వీడియో పరిశీలన, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, మీడియా సెంటర్లను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, సహాయ కార్మికశాఖ కమీషనర్ వినీత, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, ఈ.డి.ఎం. సునీల్ల తో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలలో భాగంగా మే 13న పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ కార్యక్రమాలు ఉంటాయని, జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు జిల్లాలో 002 - చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన, సహాయ ఖర్చుల పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలు, సమీకృత కంట్రోల్ రూమ్, ఎం.సి.ఎం.సి., మీడియా సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు అందించడం జరుగుతుందని, చెల్లింపు వార్తలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం జరుగుతుందని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రకటనల కొరకు సువిధ ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో అనుమతి మంజూరు చేయాలని అన్నారు. శాటిలైట్/ కేబుల్ ఛానెల్స్లో వార్తలను పూర్తి స్థాయిలో రికార్డు చేయాలని ఆదేశించారు. వార్తా



పత్రికలు, ఈ-పేపర్లు, టెలివిజన్ ఛానెల్లు, స్థానిక కేబుల్ నెట్వర్క్ సోషల్ మీడియా, ఎస్.ఎం.ఎస్.లు, ఇతర ఆడియో, వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎం.సి.ఎం.సి. నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని తెలిపారు. ఎన్నికల సంబంధిత ఫిర్యాదుల కొరకు కంట్రోల్ రూమ్తో పాటు సి- విజిల్, టోల్ ఫ్రీ నెంబర్ 1950ను ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు అందుబాటులో ఉంటుందని, సి- విజిల్ ద్వారా ఎన్నికల నిబంధనల ఉల్లంఘన, ఇతర ఫిర్యాదులను 100 నిమిషాల వ్యవధిలోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీలు, ప్రచార కార్యక్రమాల రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ మహిళా నాయకురాలు ఆడే శీలా



**గుడిహత్నూర్: ఏప్రిల్, 22,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళ ముఖ్య నాయకురాలు మాజీ ఎంపీపీ,ఇచ్చోడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆడేశీలా సోమవారం అదిలాబాద్లో నిర్వహించిన జన జాతర బహిరంగ సభకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో,మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్,అదిలాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆడేశీలా ను సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు ఆమె తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలతో కలిసి మండలంలో మరింత బలపరుస్తానని అన్నారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అత్రం సుగుణక్క గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు.తనను పార్టీలోకి ఆహ్వానించిన పార్లమెంట్ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం ఆమె మండల కేంద్రంలో నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ కొమరం భీమ్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఆమె వెంట నాయకులు మాజీ జెడ్పిటిసి మస్కే మాధవ్, అంకతి రవి, కర్రాడ్ బ్రహ్మానంద్,బాలాజి పటేల్, అడ్వకేట్ అజయ్ జొందళే, డాక్టర్ కైలాష్, సలీం,ససానే మాధవ్ తదితరులు ఉన్నారు.

# ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఐదోవ ఆవిర్భావ దినోత్సవ వేడుకల



**మందమర్రి టౌన్, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్.**

ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ 5వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం సొసైటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగా టీషర్ట్స్ ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీకి సహకరించిన దాతలను సీఐ ఘనంగా నిర్వహించారు. అనంతరం సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు మార్గాన్ని ఎంచుకోకుండా మంచిర్యాల జిల్లాలో సేవ అనే ఒక కొత్త మార్గం ఎంచుకొని యావత్ యువతకు ఆదర్శంగా నిలిచిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులందరినీ అభినందించారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్, ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్ మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తులతో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ మొదలై, నేడు కొన్ని వందల మందితో ముందుకు సాగుతూ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుందని, రానున్న రోజుల్లో సభ్యుల సంఖ్య వందల నుండి వేలుగా, వేల నుంచి లక్ష సంఖ్యగా మారాలని ఆకాంక్షించారు. ఈ స్థాయికి చేరడానికి సహకరించిన నాతోటి మిత్రులకు, అధికారులకు ఇతర పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా సొసైటీకి సహకరించి ముందుండి నడిపిన ఎల్పుల కిరణ్, చోటు భాయ్, తదితరులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ అధ్యక్షుడు నదిపట రాజు, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, జావిద్ పాషా, గోపాల్, అన్వేష్, మిత్ర బృందం మంద తిరుమల్ రెడ్డి, సునార్కర్ రాంబాబు, రాయబారపు కిరణ్, షేక్ షబ్బర్ తదితరులు పాల్గొన్నారు.



## కొడుకు పై బెంగతో
# ఓ మహిళ ఆత్మహత్య

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్.**

కొడుకు పై బెంగతో ఓ మహిళ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై రాజశేఖర్ తెలిపిన ప్రకారం రామకృష్ణాపూర్ శాంతినగర్ చెందిన ఆడెపు అనిత (40) చాలా రోజులుగా హైదరాబాదులో ఉంటున్న తన కుమారుని ఇంటికి రామ్మని పిలిచిన రాకపోవడంతో కుమారునిపై బెంగ, డ్వాక్రా మహిళ సంఘం గ్రూపు డబ్బులు కట్టవలసి ఉండగా బాధపడుతూ ఉండేది. ఈ క్రామంలో మనోవేదనగురైన మహిళ శనివారం రాత్రి ఇంటి వెనుకాల ఉన్న చెట్టుకి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య కు పాల్పడింది. సమాచారం తెలుసుకున్న పోలీసులకు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



### అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా

# పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వెంటనే పనులను ప్రారంభించాలి

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్**

అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పనులను ప్రారంభించి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వెంటనే పనులను ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 672 ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యాలు, సౌర ఫలకల ఏర్పాటు, మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, స్లాబ్ల మరమ్మత్తులు, గ్రిల్స్ ఏర్పాటు, ఇతర మౌళిక సదుపాయాల కల్పన, మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ఈజిఎస్ కింద మరుగుదొడ్లను నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉండాలని సూచించారు. పనుల ప్రారంభానికి ముందు, పనులు పూర్తి అయిన తర్వాత ఫోటోలతో కూడిన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీ.ఈ.వో రవీందర్ రెడ్డి, డిఆర్ డిఓ విజయలక్ష్మి, ఇంజనీరింగ్ అధికారులు అశోక్ కుమార్, శంకరయ్య, నిర్మల్,భైంసా, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు రాజు, వెంకటేశ్వర్ రావ్, మనోహర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై అధికారులు పర్యవేక్షించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా మే 13వ తేదీన పోలింగ్ అనంతరం జూన్ 4వ తేదీన జరుగనున్న కౌంటింగ్ ప్రక్రియ కొరకు



జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై అధికారులు పర్యవేక్షించాలని జిల్లా ఎన్నికల అదికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం హాజీపూర్ మండలం ముల్కల్లలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లను రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, డి.సి.పి. అశోక్ కుమార్, జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) సబావత్ మోతిలాల్,



మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ., ఆర్ఆర్) డి.చంద్రకళ, ఎ.సి.పి. ప్రకాష్తో కలిసి ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గానికి జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ హాల్లు, కౌంటర్లు, విద్యుత్, ఇంటర్నెట్, త్రాగునీరు ఇతరత్రా పూర్తి సదుపాయాలు కల్పించాలని తెలిపారు. మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి జూన్ 6వ తేదీ వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా ప్రీమియర్ లీగ్ ఫైనల్ విజేతలకు బహుమతులు అందజేసిన అంజనీపుత్ర యాజమాన్యం.

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

పాత మంచిర్యాల మున్సిపల్ గ్రౌండ్లో గురూస్ క్రికెట్ అకాడమీ వారు ఐపీఎల్ తరహాలో 8 ఫ్రాంచైజీ లను తీసుకొని 170 మందిని వేలం పాట ద్వారా ఎంపిక చేసుకొని గత పది రోజుల నుండి నిర్వహిస్తున్న టోర్నమెంట్ లో ఫైనల్ కు చేరిన సీఎస్కే / ఆర్సీబీ టీమ్స్ పోటీ పడగా వారిలో విజేతకు నిలిచిన వారికి 1 లక్ష




రూపాయలను అంజనీపుత్ర యజమాని గుర్రాల శ్రీధర్,పిల్లి రవి,మంచిర్యాల మునిసిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య బహుకరించగా,రన్నర్స్ కు తవక్కల్ విద్యాసంస్థల యజమాని అబ్దుల్ అజీజ్ 50 వేల బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తూముల నరేష్,9 వ వార్డు కౌన్సిలర్ బోలిశెట్టి కిషన్,తూముల ప్రభాకర్,ఎంపీల్ ఆర్గనైజర్స్ బింగి దుర్గాప్రసాద్,బింగి శివకిరణ్,వైద్య ప్రశాంత్, శ్రీను,సతీష్,రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సుల కొరకు ప్రయాణికుల తిప్పలు

**నిర్మల్ ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్**

పెళ్లి ముహూర్తాలు ఎక్కువ ఉండడంతో పాటు దానికి తోడు పాఠశాలకు సెలవులు ఇవ్వడంతో నిర్మల్ బస్టాండ్ ప్రయాణికులతో కిటకిటలాడింది. గంటల తరబడి బస్సుల కొరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని ప్రయానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటంతో ఫుట్ బోర్డుపై ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. అధికారులు స్పందించి బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు.



## ఎంపి స్వతంత్ర అభ్యర్థిగా రాజేంద్రప్రసాద్ నామినేషన్ దాఖలు

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్.**

పెద్దపల్లి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా ముల్కల్ల రాజేంద్రప్రసాద్ (మాదిగ) సోమవారం తన కుటుంబ సభ్యులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి



ముజామిల్ ఖాన్ కు రాజేంద్రప్రసాద్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఏ పార్టీతో సంబంధం లేకుండా పెద్దపల్లి ఎంపి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలబడుతున్నానని, నియోజకవర్గ ప్రజలు ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.





పుట్టిన రోజు శుభాకాంక్షలు

అమ్మ నాన్న : బుర్ర సాహితీ-రాజేశ్వర్ గౌడ్
నానమ్మ తాతయ్య : సతవ్వ - గంగాగౌడ్
పెద్దమ్మ పెద్దనాన్న : మానస - లింగా గౌడ్
బాబాయ్ : రాజ్ కుమార్


## 24 న ఆబ్కారీ కార్యాలయంలో వాహనాల వేలం పాట

**కాగజ్ నగర్, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా అబ్కారీ అధికారి బి.జ్యోతి కిరణ్ సమక్షంలో ఈ నెల 24 వ తేదీన ఉదయం 11కి వివిధ మద్యం రవాణా కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఎక్సైజ్ స్టేషన్ కాగజ్ నగర్లో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు కాగజ్ నగర్ఎక్సైజ్ సీఐ స్యాముూల్ జాన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆసక్తి కలిగిన వారు వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు.మిగతా వివరాల కొరకు ఎక్సైజ్ స్టేషన్ కాగజ్ నగర్ నందు సంప్రదించి ,పూర్తి వివరాలు తెలుసుకుని వేలం పాటలో పాల్గొనాలని ఆయన సూచించారు.

సూర్య www.suryaa.com

మంగళవారం 23 ఏప్రిల్ 2024

## పథకాలన్నీ అమలు చేసి
# తీరుతాం మంత్రి సీతక్క



**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 22,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రజల ఆశయం మేరకే సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. సోమవారం రోజున లక్ష్మణ చంద మండల కేంద్రంలో ఉమ్మడి ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. వంద రోజులలో ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కేంద్రంలో భాజపా రాష్ట్రంలో బారాసా ప్రభుత్వాలు పదేళ్లపాటు అధికారంలో ఉండి కూడా దేశ, రాష్ట్ర అభివృద్ధికి ఏమి చేశాయో ప్రజలకే తెలుసు అని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీని గెలిపించి పట్టం కట్టారన్నారు. ఇన్ని మంచి పనులు చేసిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ఆదివాసి ఆడపడుచు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ఆత్రం సుగుణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ మాట్లాడుతు మీ ఆడ బిడ్డగ కొంగుచాటి అడుగుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తే పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనై నిధులు నియామకాలను మన జిల్లాకు తీసుకొస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి ,నిర్మల్ జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణవేణి, నాయకులు అల్లూరి మల్లారెడ్డి, మండల అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, ఈటల శ్రీనివాస్, మాజీ సర్పంచులు అట్ల రాంరెడ్డి, బిట్లింగు నారాయణ, అట్ల రవీందర్ రెడ్డి, అట్ల చిన్న రామిరెడ్డి, నారా గౌడ్, నాగేష్, ప్రతాపరెడ్డి, నరేష్ రెడ్డి, సమ్మెట రవి, రజనీ కాంత్, గంగాధర్ గౌడ్, తునికి నారాయణ, సుదర్శన్, రమేష్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముధోల్‌లో కురిసిన వడగండ్ల వర్షం

**ముధోల్ 22 ఏప్రిల్.సూర్య. మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం వడగడ్ల వర్షం కురిసింది. దీంతో రైతులు సాగు చేస్తున్న జొన్న, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా నష్టపోయాయని రైతులు వాపోయారు. మండల కేంద్రమైన ముధోల్‌లోని బ్రహ్మన్ గల్లీలో విద్యుత్ స్తంభంతో పాటు ట్రాన్స్ఫార్మర్ ఒకేసారి నేలమట్టమైంది. దీంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కురిసిన భారీ వర్షానికి మామిడి తోటలో కాయలు నేలరాలాయి. అదేవిధంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం కల్లాలు తడిసిపోయాయి. కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలల
## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాదు,ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులను మే 31వ తేదీ లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం రాజురా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, వాంకిడి మండలంలోని బుర్ధ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి సహాయక ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో తయారు చేసిన ప్రతిపాదనలలో పొందుపరిచిన అంశాలను సూక్ష్మంగా పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా విద్యుదీకరణ, త్రాగునీరు, మరమ్మత్తుల పనులను చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో వేసవి సెలవులలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టవలసిన అత్యవసర పనులకు ప్రాధాన్యతనిచ్చి ప్రతిపాదనలను రూపొందించాలని, త్రాగునీటి కొరకు పాఠశాలలను ఉన్న చేతిపంపులోనే సబ్మెర్సిబుల్ మోటర్ ను బిగించి బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రూఫ్ లీకేజీని అరికట్టేందుకు కెమికల్ ట్రీట్మెంట్ ను చేయాలని తెలిపారు. విద్యుత్, మూత్రశాలల సౌకర్యాలు కల్పించిన అనంతరం మిగులు నిధులను చిన్న తరహా మరమ్మత్తులకు వినియోగించాలని అధికారులకు సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని ప్రభుత్వ పాఠశాలలలో కనీస వసతులు పూర్తిస్థాయిలో ఉండే విధంగా పనులను వేగవంతం చేయాలని తెలిపారు. విద్యాశాఖ అధికారులు నిత్యం అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పార్సి అశోక్, సెక్టోరల్ అధికారి భరత్ కుమార్, జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రామకృష్ణ, డివై.ఈ.ఈ. శ్రీనివాస్, సహాయ ఇంజనీర్ గిరీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం కోర్సులలో ప్రవేశం
# కొరకు దరఖాస్తుల స్వీకరణ
### - జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజవీరు

**మంచిర్యాల,ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం & హాస్పిటాలిటీ మేనేజర్ (నిథమ్)- హైదరాబాద్లో టూరిజం కోర్సులలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి, జిల్లా పర్యాటక శాఖ ఇన్చార్జ్ అధికారి కీర్తి రాజవీరు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులు బి.బి.ఎ. (4 సం.లు), బి.ఎస్సి. (3 సం.లు), ఎం.బి.ఎ. (2 సం.లు) ఉద్యోగవకాశాలు గల కోర్సులలో ప్రవేశం కొరకు సరైన ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 9440816071, 7842455581, 9553700035లలో సంప్రదించవచ్చని తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ కోర్సుల ద్వారా విదేశాలలో సైతం ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## చదువుల తల్లిని
## దర్శించుకున్న సినీ ప్రముఖుడు

**ముధోల్,22, ఏప్రిల్ ,సూర్య మేజర్ న్యూస్ :**



నిర్మల్ జిల్లా-బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని ప్రసన్నకుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజయవాడ (బెజవాడ )జిల్లాకు చెందిన ప్రసన్నకుమార్ తెలుగు సినీరంగానికి సినిమా,పాటల రచయిత.దంపతులు మౌనిక ప్రసన్నకుమార్. అమ్మవారి సన్నిధిలో తన కుమారుడు. జస్విన్ కుమార్ కు ఆలయ అర్చకులు. బాసర్కర్.బాలకృష్ణ చేతుల మీదుగా అక్షర శ్రీకార,కుంకుమార్చన పూజలు చేయించారు. అనంతరం అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.తన అభిమానులతో సెల్ఫీ ఫోటో దిగారు.ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ ఓ టీవీలో ప్రసారమవుతున్న జబర్దస్త్ లో స్క్రిప్ట్ రైటర్‌గా పనిచేసి సినిమా చూపిస్త మావ సినిమా ద్వారా రచయితగా సినీరంగంలోకి అడుగుపెట్టి,'నాన్న నేను నా బాయ్‌ఫ్రెండ్స్', 'నేను లోకల్', 'హలో గురు ప్రేమకోసమే' సినిమాలతో మంచి గుర్తింపునందుకున్నాడు.

## బస్సుల కొరకు ప్రయాణికుల తిప్పలు





**నిర్మల్ ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్**

పెళ్లి ముహూర్తాలు ఎక్కువ ఉండడంతో పాటు దానికి తోడు పాఠశాలకు సెలవులు ఇవ్వడంతో నిర్మల్ బస్టాండ్ ప్రయాణికులతో కిటకిటలాడింది. గంటల తరబడి బస్సుల కొరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని ప్రయానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటంతో ఫుట్ బోర్డుపై ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. అధికారులు స్పందించి బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు.

## బజార్ హాత్నూర్ మండల బీజేపీ పార్టీ కార్యాలయాన్ని
## ప్రారంభించిన ఎంపీ అభ్యర్థి గోడం నగేష్

**బజార్ హత్నూర్ ఏప్రిల్ 22,సూర్య మేజర్ న్యూస్**

బజార్ హాత్నూర్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి ఎంపి అభ్యర్థి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను అత్యధిక మోజార్టీతో గెలిపించి,మరోసారి కేంద్రంలో నరేంధ్రమోధీ ప్రధానమంత్రిగా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.